GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 298 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : జూన్-19-2024 | పేజీలు : 3

## సీఎం రేవంత్ రెడ్డీతో లాక్‌హీడ్ మార్టిన్ డైరెక్టర్ భేటీ..




**టీ మీడియా,జూన్ 18, హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో లాక్‌హీడ్ మార్టిన్ ఇండియా డైరెక్టర్ మైఖేల్ ఫెర్నాండెజ్, కుష్ మన్ అండ్ వేక్ ఫీల్డ్ సంస్థ ఆసియా పసిఫిక్ సీఈవో మ్యాథ్యూ భౌ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబుతో పాటు ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీ వృద్ధి చెందుతున్న తీరు, వివిధ రంగాలు విస్తరిస్తున్నతీరుపై ఈ భేటీలో చర్చించారు.గ్రేటర్ హైదరాబాద్ సిటీ దేశంలోనే శరవేగంగా వృద్ధి చెందుతోందని కుష్మన్ అండ్ వేక్ ఫీల్డ్ కంపెనీ ప్రతినిధి బృందం ఈ సందర్భంగా తమ అధ్యయన వివరాలను పంచుకుంది. గడిచిన ఆరు నెలల్లో రియల్టీతో పాటు లీజింగ్, ఆఫీస్ స్పేస్, నిర్మాణ రంగం, రెసిడెన్షియల్ స్పేస్ లోనూ హైదరాబాద్ సిటీ గణనీయమైన వృద్ధి నమోదు చేసిందని అభిప్రాయపడింది.దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సంబంధించి ప్రతి ఆరు నెలలకోసారి వెల్లడించే తమ నివేదిక జులై నెలాఖరులో వెలువడుతుందని తెలిపింది. తమ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు రూట్ విస్తరణతో హైదరాబాద్ మరింత అద్భుతంగా తయారవుతుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.తాము దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, హైదరాబాద్?ను ప్రపంచంలో పేరొందిన నగరాల సరసన నిలబెట్టాలనేది తమ సంకల్పమని అన్నారు. తెలంగాణ నుంచి అమెరికాలో ఉంటున్న వారి సంఖ్య, అక్కడి వెళ్లి వచ్చే వారి సంఖ్య పెరిగిపోయిందని, అందుకే న్యూయార్క్?తో పోల్చుకునేలా హైదరాబాద్ ను తీర్చిదిద్దాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు.

## జాట్ల ఆగ్రహమే

# కొంప ముంచిందా..

### అసెంబ్లీ ఎన్నికల రాష్ట్రాలపై బీజేపీ ఆత్మపరిశీలన

### హిందీ హార్ట్‌ల్యాండ్‌లోనే కమలదళానికి ఎదురుదెబ్బలు




**టి మీడియా, జూన్ 18,డిల్లీ:**

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న రాష్ట్రాలపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. ఆ రాష్ట్రాల్లో పార్టీ స్థితిగతులు, లోటుపాట్లపై ఆత్మపరిశీలన చేస్తోంది. తమకు ఎదురేలేదు అనుకున్న హిందీ హార్ట్‌ల్యాండ్‌లోనే కమలదళానికి ఎదురుదెబ్బలు తగిలాయి. ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో ఆశించిన ఫలితాలు సాధించలేక బీజేపీ చతికిలపడింది. ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలతో పాటు హర్యానాలోనూ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటి నుంచే లోపాలు, పొరపాట్లు గుర్తించి సరిదిద్దకపోతే.. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. అందుకే కమలదళం పెద్దలు ఆయా రాష్ట్రాల్లో స్థితిగతులపై అధ్యయనం, మేధోమధనం ప్రారంభించారు. మొత్తం 10 లోక్‌సభ స్థానాలున్న హర్యానా రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెరో 5 సీట్లు గెలుపొందాయి. 2019లో సాధించిన సంఖ్యతో పోల్చితే ఈ రాష్ట్రంలో బీజేపీ బలం సగానికి సగం తగ్గిపోయింది. అప్పుడు ఏకంగా 58.02% ఓట్లతో రాష్ట్రంలోని అన్ని స్థానాలను బీజేపీ క్లీన్ స్వీప్ చేయగా, కాంగ్రెస్ పార్టీ కేవలం 28.42% ఓట్లతో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. కానీ ఈసారి బీజేపీ 46.11% ఓట్లు, కాంగ్రెస్ 43.67% ఓట్లు సాధించి చెరో 5 స్థానాలు గెలుపొందాయి. గణాంకాలను పరిశీలిస్తే కాంగ్రెస్ ఏకంగా 15.25% మేర తమ బలాన్ని పెంచుకోగలిగింది. ఇదే సమయంలో బీజేపీ 11.91% ఓట్లను కోల్పోయింది. ఇది కమలనాథులను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తున్న అంశం.

### జాట్ల ఆగ్రహం, దళితుల్లో అసంతృప్తి..

హర్యానాలో బీజేపీ పనితీరుపై కోర్ గ్రూప్ సమావేశం జరిగింది. ఆ పార్టీ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షాతో పాటు పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కొత్తగా ఎన్నికల ఇన్‌ఛార్జి, కో-ఇన్‌ఛార్జులుగా నియమితులైన ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ కుమార్ దేవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. హర్యానా బీజేపీ కోర్ గ్రూప్ నేతలైన హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ (రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి), కృష్ణపాల్ గుర్జార్, కెప్టెన్ అభిమన్యు, సుధా యాదవ్, హర్యానా ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ ఫణీంద్రనాథ్ శర్మ, సంజయ్ భాటియా, ఆర్గనైజేషన్ ఇన్‌ఛార్జ్ సతీష్ పునియా, కో-ఇన్‌చార్జ్ సురేంద్ర నాగర్ తదితరులు ఈ కీలక భేటీలో పాల్గొని లోటుపాట్లపై లోతుగా చర్చించారు. ముఖ్యంగా అంబాలా, సోనిపథ్ వంటి స్థానాల్లో ఓటమి వారిని కలవరపెట్టింది. అంబాలా బీజేపీకి వరుసగా విజయాలు అందిస్తున్న స్థానం. ఇంకా చెప్పాలంటే రాష్ట్రం మొత్తమ్మీద సురక్షితమైన స్థానంగా బీజేపీ నేతలు భావిస్తారు. అలాంటి చోట ఓటమికి దారితీసిన పరిస్థితులేంటి అన్నదే అగ్రనాయకత్వాన్ని వేధిస్తున్న ప్రశ్న. సుదీర్ఘ చర్చ అనంతరం రాష్ట్రంలోని జాట్ సామాజికవర్గం ఓటర్లలో నెలకొన్న ఆగ్రహం, దళితుల్లో నెలకొన్న అసంతృప్తి పార్టీ విజయావకాశాలను దెబ్బతీశాయని అంచనాకు వచ్చారు. జాట్ల ఆగ్రహానికి కారణాలను అన్వేషించి, వారిని ఆకర్షించేందుకు బీజేపీ త్వరలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాలని చూస్తోంది. ఈ క్రమంలో ఆ రాష్ట్రానికి తదుపరి పార్టీ అధ్యక్షుడిగా జాట్ నేతనే ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. మొత్తం పరిస్థితులను ఆకళింపు చేసుకోడానికి హర్యానా రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమితులైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జూన్ 22, 23 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారు అంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన దుష్ప్రచారం ప్రభావంతో దళితులు కొంత దూరమయ్యారని కమలనాథులు గ్రహించారు. యూపీ, రాజస్థాన్, మహారాష్ట్ర సహా దేశవ్యాప్తంగా రిజర్వుడు స్థానాల్లో ఈసారి బీజేపీ దెబ్బతినడానికి ఈ అంశమే ప్రధాన కారణమని భావిస్తున్నారు. హర్యానాలో దళితులు దూరమవడంలో ఈ-గవర్నెన్స్ కూడా ఒక కారణమని తేలింది. ఆన్‌లైన్ విధానం, యాప్‌ల వాడకం గురించి అంతగా తెలియని వర్గాలు సైతం ఏదైనా ప్రభుత్వ పథకాన్ని పొందాలంటే తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించాల్సి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో, వెనుకబడిన వర్గాల్లో ఈ చర్య అసంతృప్తికి కారణమైందని కొందరు విశ్లేషిస్తున్నారు. దీన్ని సరిదిద్దేందుకు ఇక నుంచి ఆన్‌లైన్‌తో పాటు పేపర్ మీద దరఖాస్తులు నింపి అందజేసే ప్రక్రియను పునరుద్ధరించాలని నిర్ణయించారు. మొత్తంగా పార్టీకి దూరమైన 12% ఓటర్లను మళ్లీ తిరిగి తమ వద్దకు తెచ్చుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ రాష్ట్రంలో అక్టోబరు నెలలో హర్యానాలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఈ రాష్ట్రానికి పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి విప్లవ్ కుమార్ దేవ్‌ను కో-ఇన్‌చార్జ్‌గా నియమించింది. ఇద్దరికీ లోటుపాట్లను గుర్తించి సరిదిద్దే కీలకమైన బాధ్యతలు అప్పగించింది.

### నేడు మహారాష్ట్ర, ఝూర్కండ్ కోర్ గ్రూప్ భేటీ..

ఎన్నికల కసరత్తులో భాగంగా నేడు మహారాష్ట్ర, ఝూర?ండ్ రాష్ట్రాల బీజేపీ కోర్ గ్రూప్ నేతలతో పార్టీ అధిష్టానం సమావేశం కానుంది. ఈ భేటీలో ఆయా రాష్ట్రాల కోర్ గ్రూపు నేతలతో పాటు కొత్తగా ఎన్నికల ఇన్‌ఛార్జులుగా నియమితులైన కేంద్ర మంత్రులు పాల్గొననున్నారు. మహారాష్ట్రకు పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఇన్‌ఛార్జ్‌గా, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కో-ఇన్‌చార్జ్‌గా నియమించిన విషయం తెలిసిందే. అలాగే ఝూర?ండ్ రాష్ట్రానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మలు ఇన్‌ఛార్జి, కో-ఇన్‌ఛార్జులుగా ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఇన్‌ఛార్జులు పర్యటించడం కంటే ముందు జరిగే కోర్ గ్రూపు సమావేశంలో పార్టీ స్థితిగతులు, లోటుపాట్లపై లోతుగా చర్చించనున్నారు. తద్వారా దిద్దుబాటు చర్యలు చేపడుతూ, రాజకీయ వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు.





# పత్తి రైతుని ముంచిన వరుణుడు..

- ఉత్తర తెలంగాణలో కరువు మేఘాలు

**టి మీడియా, జూన్ 18,హైదరాబాద్:**

వ్యవసాయ సీజన్ ఆరంభమైంది.. కానీ వర్షాలు మొఖం చాటేయడంతో కరువు మేఘాలు కలవరపెడుతున్నాయి. విత్తిన పత్తి విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. ఆ విత్తనాలు ఉడిగిపోకుండా కాపాడుకునేందుకు మానవ ప్రయత్నాలు మొదలుపెట్టారు. వారిలోని ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని వెలికితీస్తూ పంటలు కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలో కమ్ముకొస్తున్న కరువు మేఘాలు.. పత్తి రైతుల కంటతడిపెట్టిస్తున్నాయి. ఆరంభ శూరత్వంలా మురిపించిన వర్షాలు అడ్రస్ లేకుండా పోయాయి.. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు రైతులను కలవరపెడుతున్నాయి. భిన్న వాతావరణంతో జూన్ నెలలో ఇప్పటివరకు కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. ఈ ఖరీఫ్ సీజన్లో ఆరంభంలోనే రైతులకు చేదు అనుభవం ఎదురవుతుండడంతో అయోమయం నెలకొంది..ఈ వ్యవసాయ సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 55 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని అంచనా.. జూన్ మొదటి వారంలోనే దాదాపుగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పత్తి విత్తనాలు విత్తారు. తొలకరి చినుకులను చూసి ఆనందంతో మురిసిపోయారు. కానీ గత 15 రోజుల నుండి చినుకు చుక్క జాడలేదు. అప్పుడప్పుడు ఉరుములు మెరుపులు మురిపిస్తున్నా వాన చుక్కజాడలేదు.. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోటీపడి మరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఇప్పుడు బిత్తరపోయి ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు..వరంగల్ ఉమ్మడి జిల్లాలో 16 లక్షల 82 వేల ఎకరాల సాధారణ సాగు విస్తీర్ణం ఉండగా.. అందులో దాదాపుగా ఆరున్నర లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగు జరుగుతుందని అంచనా వేశారు.. ఇప్పటికే పత్తి విత్తనాలు 90% శాతం విత్తారు. కానీ వర్షాలు లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో ఆ విత్తనాలు మొలకెత్తడం లేదు. దీంతో రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు.. కొన్ని ప్రాంతాల్లో బిందెలు, బకెట్ల ద్వారా నీళ్లు తీసుకువచ్చి ఆ విత్తనాలను తడుపుతున్నారు.. మరికొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు తీసుకువచ్చి డ్రిప్పింగ్ పద్ధతిలో విత్తనాలను తడిపి మొలకెట్టించే ప్రయత్నాలు చేస్తున్నారుఇప్పటికే విత్తిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో కొంతమంది రైతులు దిగులతో తలలు పట్టుకున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. జూన్ నెలలో నమోదు కావాల్సిన సాధారణ వర్షపాతం కంటే 43% లోటు వర్షపాతం కనిపిస్తుంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. విత్తిన విత్తనాలను కాపాడుకోవడం కోసం భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు.. దాదాపుగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అంతటా ఇదే పరిస్థితి.. కనీస వర్షపాతం లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తూ తీవ్ర నిరాశ చెందుతున్నారు.. మరోవైపు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు, పొలిమేర దేవతలకు పూజలు చేస్తున్నారు..కరువు మేఘాలు కమ్మేయడంతో ఈసారి పంటలు అయోమయంలో చిక్కుకున్నాయని రైతుల ఆందోళన చెందుతున్నారు. సకాలంలో విత్తనాలు దొరికినా వాన దేవుడి కరుణ లేకపోవడంతో అన్నదాతల్లో నైరాస్యం కనిపిస్తోంది.

## బీఆర్ఎస్‌ను ట్రాక్‌లో పెట్టడంపై

# కేసీఆర్ ఫోకస్



- ప్రజల్లోకి గులాబీ బాస్..
- మరోసారి ఉద్యమ పార్టీ లక్షణాలను తీసుకొచ్చే దిశగా నిర్ణయాలు

**టి మీడియా, జూన్ 18,హైదరాబాద్:**

వరుస ఓటములతో ఢీలాపడిన బీఆర్ఎస్‌ను ట్రాక్‌లో పెట్టడంపై ఆ పార్టీ అధినేత కేసీఆర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్క స్థానంలో కూడా గెలవలేక ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ చతికిలపడింది. ఈ ఓటమి తర్వాత పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయబోతున్నారు కేసీఆర్. దీనికి సంబంధించిన కసరత్తును ఆయన ఇప్పటికే మొదలుపెట్టినట్లు ఆ పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

మరోసారి ఉద్యమ పార్టీ లక్షణాలను పార్టీకి తీసుకొచ్చే దిశగా కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమంలో పార్టీ గ్రామస్థాయిలో కూడా బలంగా ఉండేది. ప్రత్యేకంగా గ్రామస్థాయిలో పార్టీకి నాయకులంటూ లేకపోయినా ప్రజలే కార్యకర్తలుగా పని చేశారు. పార్టీ అనుబంధ సంఘాలు కూడా బలంగా పనిచేశాయి. ఉద్యమ సమయంలో ప్రతి రంగానికి ఒక అనుబంధ సంఘాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. ఆటో యూనియన్ నుంచి సింగరేణి వరకు ప్రతి రంగానికి అనుబంధ సంఘం ఉంది. కానీ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీతో సహా అనేక అనుబంధ సంఘాలు బలహీనపడ్డాయి. పార్టీకి అనుబంధంగా పనిచేసే టీచర్స్ యూనియన్ కూడా ఉనికి కోల్పోయింది. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో చురుగ్గా పనిచేసిన పార్టీ విద్యార్థి అనుబంధ సంఘం టిఆర్ఎస్వీ గత పదేళ్లుగా ఎక్కడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టలేదు. యూత్ విభాగానికి అసలు నాయకత్వమే లేకుండా పోయింది.

ఇక పార్టీ విషయానికొస్తే పొలిటికల్ బ్యూరో గత పదేళ్లుగా క్రియాశీలకంగా పనిచేయలేదు. పార్టీకి జిల్లా అధ్యక్షులున్నా పూర్తిస్థాయి జిల్లా కమిటీలు లేవు. ఇక రాష్ట్ర కమిటీలో అన్ని బాధ్యతల్ని భర్తీ చేయలేదు. జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యేలు, ఎంపీలను నియమించడం వల్ల అక్కడ కూడా అనేక సమస్యలు తలెత్తాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఎదురుదెబ్బ తగలడంతో.. కేసీఆర్ నష్టనివారణ చర్యలకు పూనుకుంటున్నారు.

పార్టీని ట్రాక్‌లో పెట్టడంపై ఫుల్ ఫోకస్ చేసిన ఆయన.. ఈ దిశగా పార్టీలో ప్రక్షాళన చేపట్టడంపై దృష్టిసారించారు.గత కొద్ది రోజులుగా ఫామ్ హౌస్‌లోనే ఉన్న గులాబీ బాస్.. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారట.

### జిల్లా కమిటీలు, సంఘాల బలోపేతం..

బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నందున.. ఇక ప్రజా సమస్యలపై పోరాడేందుకు పార్టీని సమాయత్తం చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ప్రజా పోరాటాలను విజయవంతం చేయడంలో అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరముందని భావిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను పక్కనపెట్టి యువతకు జిల్లా అధ్యక్షులుగా అవకాశాలు ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కమిటీల నియామకం కోసం ఒక అడహక్ కమిటీ వేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే పొలిట్ బ్యూరో సహా రాష్ట్ర కమిటీని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని భావిస్తున్నారు. మండలాల వారిగా.. గ్రామాల వారిగా జెండా పండుగ నిర్వహించి కొత్త కమిటీలు పని చేయనున్నాయి.

### ప్రజా క్షేత్రంలోకి కేసీఆర్..

అటు కేసీఆర్ కూడా ఏదో ఒక కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు.. రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేపట్టాలని భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. జిల్లా కమిటీలు, అనుబంద సంఘాలతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ పార్టీ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీకి పూర్వ వైభవం సాధించాలని కేసీఆర్ ఉవ్విళ్లూరుతున్నారు.

## అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగ 65 ఐటీఐలు

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



**టి మీడియా, జూన్ 18,హైదరాబనాద్:**

పరిశ్రమల అవసరాలకు అనుగణంగా యువతను తీర్చిదిద్దేందుకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్సడ్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ.. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లోని మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు భూమిపూజ చేశారు సీఎం రేవంత్.ఏటీసీలలో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. ట్రైనింగ్ ఇచ్చేందుకు 130మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల లాంగ్ టర్మ్ కోర్సుల్లో 31,200 మందికి 23 రకాల షార్ట్ టర్మ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐలలో కేవలం లక్షన్నర మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో 4లక్షల మందికి శిక్షణ అందించనున్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్ట్ మొత్తం వ్యయం 2,324.21 కోట్లు. ఏటీసీలు కేవలం వేర్వేరు కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పనిచేయనున్నాయి.ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు టెక్నాలజీ హబ్‌గా పనిచేస్తాయి. ఏటీసీల్లో వేర్వేరు కోర్సుల్లో శిక్షణ పొందిన వాళ్లకి టీటీఎల్ ఉద్యోగా అవకాశాలు కల్పించనుంది. అలాగే ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా అందజేయనున్నాయి.

# డిప్యూటీ సీఎం హోదాలో ఏపీ సచివాలయానికి పవన్..



- దారిపోడవునా అలా స్వాగతం..

**టి మీడియా, జూన్ 18,అమరావతి:**
ఏపీ సచివాలయానికి చేరుకున్నారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన సచివాలయానికి చేరుకున్న వెంటనే సెక్రటరీలు, పోలీసు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. సచివాలయంలో అడుగు పెట్టిన వెంటనే పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఆ తరువాత సచివాలంలోని తన ఛాంబర్ ను పరిశీలించారు. ఇదిలా ఉంటే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అమరావతి మీదుగా సచివాలయానికి చేరుకునే మార్గం మొత్తం అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెంకటాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్‌లో డిప్యూటీ సీఎం పవన్‌కు ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు అభిమానులు. ఆయన వచ్చే మార్గం మొత్తం పూలబాట పరిచారు. దారిపొడవునా రైతులు, కూటమి నేతలు, జనసైనికులు, వీరమహిళలు పూలు జల్లుతూ స్వాగతం పలికారు. కొందరు పవన్ వీరాభిమానులు పవన్ కోసం ప్రత్యేకంగా భారీ గజమాల సిద్ధం చేశారు.ఎన్నికల ఫలితాలు విడుదలై డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ తొలిసారి జూన్ 18న ఏపీ రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. అక్కడ తనకు కేటాయించిన చాంబర్ పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలవనున్నారు. 2017 తర్వాత పవన్ సచివాలయానికి రెండవసారి వెళ్లనున్నారు. నాడు ఉద్దానం సమస్యలపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయి చర్చించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి సచివాలయానికి వెళ్లిన పవన్.. రాష్ట్ర సచివాలయంలోని బ్లాక్-2లో తనకు కేటాయించిన ఛాంబర్‌ని పవన్ పరిశీలించారు. రేపు పంచాయతీరాజ్, గ్రామీణ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రిగా పవన్ బాధ్యతలు స్వీకరించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అంతకంటే ముందు పవన్ కల్యాణ్‌కు %% ప్లేస్ కేటగిరి, ఎస్కార్ట్ సెక్యూరిటీ పెంచింది ప్రభుత్వం. అలాగే బులెట్ ప్రూఫ్ కారును కూడా కేటాయించింది. మాజీ సీఎం జగన్ కాన్వాయ్?లో ఒకటైన బులెట్ ప్రూఫ్ వాహనాన్ని పవన్?కు కేటాయించారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన వాహనం కాకుండా డిజైన్ చేయించిన బులెట్ ప్రూఫ్ వాహనాన్ని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉపయోగించారు. స్టాండ్ బైలో ఉండే 2345 నంబర్ గల అదే బులెట్ ప్రూఫ్ వెహికల్?ను పవన్ కళ్యాణ్?కు కేటాయించినట్లు తెలుస్తోంది.

## రాజ్‌నాథ్ నివాసంలో ముగిసిన మంత్రుల భేటీ

**టి మీడియా, జూన్ 18,ఢిల్లీ:**



లోక్‌సభ స్పీకర్ ఎన్నికతో పాటు పార్లమెంట్ సమావేశాల్లో ఎన్డీయే పక్షాల మధ్య మెరుగైన సమన్వయం సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించేందుకు జరిగిన మంత్రుల భేటీ ముగిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో మంగళవారం సాయంత్రం సుదీర్ఘంగా సాగిన భేటీలో పార్లమెంట్ సమావేశాలు, స్పీకర్ ఎన్నికపై ప్రధానంగా చర్చలు జరిగాయి. స్పీకర్ పదవికి ఎవరిని ఎంపిక చేయాలనే విషయంతో పాటు, స్పీకర్ పదవికి ఎన్డీయే పక్షాలతో పాటు విపక్షాల్లోనూ ఏకాభిప్రాయం సాధించేలా ఎలా కసరత్తు సాగించాలనే దానిపై మంత్రులు చర్చించారు. స్పీకర్ పదవిపై ఎన్డీయే పక్షాలతో పాటు విపక్షాల నుంచి ఏకాభిప్రాయాన్ని సాధించే బాధ్యతను బీజేపీ అగ్రనాయకత్వం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు అప్పగించింది. జూన్ 26న స్పీకర్ ఎన్నిక జరగనుండటంతో ఆనవాయితీ ప్రకారం తమకు డిప్యూటీ స్పీకర్‌ను కేటాయించని పక్షంలో స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపేందుకు విపక్ష ఇండియా కూటమి సంసిద్ధమైందని చెబుతున్నారు. ఇక బీజేపీ ఎంపీ ఓం బిర్లా ప్రస్తుతం లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరిస్తున్నారు.

## క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన పవన్

**టి మీడియా, జూన్ 18,విజయవాడ :**



ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన ఆ కార్యాలయాన్ని పరిశీలించి అంగీకారం తెలిపారు. ఈరోజు ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథి గృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సిఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయలుదేరివెళ్లారు. మధ్యాహ్నం సచివాలయంలో తన పేషీని పవన్ పరిశీలించనున్నారు. మరోవైపు ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అమరావతి ప్రాంత రైతులు సిద్ధమయ్యారు.

# తెలంగాణలో టీడీపీ అధికారంలోకి వస్తుంది

- నారా భువనేశ్వరి ట్వీట్

**టి మీడియా, జూన్ 18,అమరావతి:**



ఏపీలో కూటమి విజయాన్ని ఉదాహరణగా తీసుకుని తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమాను వ్యక్తం చేశారు నారా భువనేశ్వరి. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషిచేస్తామన్నారు ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి. రానున్న రోజుల్లో ఏపీలో వచ్చిన మెజార్టీలాగానే తెలంగాణలోనూ తెలుగుదేశం అధికారంలోకి రాబోతుందని కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ట్విట్టర్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. నాడు నిజం గెలవాలి కార్యక్రమంలో ప్రజల ఆవేదన చూశానన్నారు. వారి బాధలు విన్నాను.. ఇబ్బందులు తెలుసుకున్నానని ప్రస్తావించారు. అణచివేతను అర్థం చేసుకుని ముందుకు వెళ్లామని.. తాను కోరుకున్నట్లుగానే అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజా పాలన మొదలైందని సందేశాన్ని ఇచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్నంత సంతోషంలో ఉన్నారన్నారు. స్వేచ్ఛగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారన్నారు. అలాగే మరికొన్ని అంశాలను ప్రస్తావించారు. నాడు అశాంతితో బతికిన ప్రజల మనసులు నేడు తేలిక పడ్డాయని.. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్తుపై ధైర్యంగా ఉన్నారని ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయని.. అది తన మనసుకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.ఇకపై ప్రజలకు అంతా మంచే జరుగుతుందన్న భరోసాను కల్పించారు. కూటమి ప్రభుత్వంలోని సీఎం చంద్రబాబు పాలనతో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని ప్రస్తావించారు. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని చెప్పారు. జూన్ 18న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు హాజరయ్యారు నారా భువనేశ్వరి. ఆమెను పలువురు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు. గత రెండు నెలలుగా పాదయాత్ర చేపట్టిన టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వరకు 70 కిలోమీటర్ల పాదయాత్ర చేసినట్లు చెప్పారు. టీడీపీ గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు మొత్తం 17 మంది నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని చూస్తామని ధీమాను వ్యక్తం చేశారు



## సముద్రంలో బోటు అగ్నిప్రమాదం

- ఏడుగురు మత్స్యకారులు సురక్షితం

**టి మీడియా, జూన్ 18,విశాఖ :**
విశాఖపట్నం సముద్రంలో వేటకు వెళ్లిన బోటు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ సంఘటన సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగింది. విశాఖపట్నం దక్షిణం వైపు 28 నాటికన్ మైళ్ళ దూరంలో బోటులో వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా బయటపడి, మంగళవారం ఉదయానికి స్థానిక ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్నారు. ప్రమాదం నుండి వారిలో వాసుపల్లి రాజు (36), వాసుపల్లి అప్పన్న (58), వాచుపల్లి దాసీలు (41), వాసుపల్లి అప్పారావు (41), గనగళ్ల ఎరికొండు (40), మైలపల్లి ఎర్రయ్య (50), కనగళ్ల పోలిరాజు (20) ఉన్నారు. బోటు దగ్ధం కావడంవల్ల దాని యజమానికి రూ.30 లక్షలు మేర నష్టం కలిగిందని, ఫిషింగ్ హార్బర్ మెకానైజ్డ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ మీడియాకు తెలిపారు. సురక్షితంగా బయటపడ్డ మత్స్యకారులకు ఆశ్రయం కల్పించామన్నారు. సంఘటనలో నష్టపోయిన బోటు యజమానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందివ్వాలని కోరారు.

## బస్సు సర్వీస్ ప్రారంభించిన ఎంపీపీ

**టీ మీడియా, జూన్ 18, జన్నారం:**



మండలం నర్సాపూర్ నుండి పటాన్చెరు వరకు గ్రామ ప్రజలకు అందుబాటులోకి నూతన బస్సును తీసుకు రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఈ రూట్లో ఎలాంటి బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రత్యేక చర్వతీసుకుని నర్సాపూర్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది నూతన బస్సు రావడంతో మంగంపేట జిన్నారం ఉట్ల సోలాక్ పల్లి రాళ్లకత్వ శివనగర్ గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేసి ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గంగ రమేష్ జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యానగండ్ల నరేందర్ ఊట్ల మాజీ ఉపసర్పంచ్ జింకల రవి మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్ పల్నాటి భాస్కర్ యాదగిరి వినోద్ బాల్ రెడ్డి అశోక్ యాదవ్ ప్రవీణ్ నర్సింగరావు జింకల మధు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జులై 12న ఉప ఎన్నిక

**టి మీడియా, జూన్ 18,న్యూఢిల్లీ :**




నాలుగు రాష్ట్రాల్లోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జులై 12న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎలక్షన్ కమిషన్ (ఇసి) మంగళవారం ప్రకటించింది. ఎమ్మెల్సీల రాజీనామాలతో ఐదింటిలో మూడు స్థానాలకు ఉప ఎన్నిక తప్పనిసరైందని ఇసి తెలిపింది. అనర్హత వేటు కారణంగా మరో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది.కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్ ఈ ఏడాది జనవరిలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న ధార్వాడా సెంట్రల్ స్థానం అసెంబ్లీ ఎన్నికలకు టిక్కెట్ నిరాకరించడంతో బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు తిరిగి బిజెపిలో చేరి ఎంపిగా గెలిచారు. యుపిలోని సమాజ్ వాది పార్టీ అభ్యర్థి మౌర్య ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు.సిట్టింగ్ సభ్యులపై అనర్హత వేటు వేయడంతో ఎపి, బీహార్‌లలో ఒక్కోసీటు ఖాళీ అయింది. ఏప్రిల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పార్టీకి రాజీనామా చేయడంతో ఎపి శాసనమండలిలో మరోస్థానం ఖాళీ అయింది.

# రూ.12 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం

- ప్రారంభానికి ముందే కుప్పకూలింది

**టి మీడియా, జూన్ 18,అరారియా:**



బీహార్‌లో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. అరారియా జిల్లాలో బక్రా నదిపై రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన ఓ కాంక్రీట్ బ్రిడ్జి ప్రారంభించక ముందే కూలిపోయింది. నదీ ప్రవాహం పెరగడంతో కొంత భాగం కుప్పకూలింది. కూలిపోయిన భాగం నది మధ్యలో ఉండగా.. ఒడ్డున నిర్మించిన భాగం చెక్కుచెదరకుండా నిలబడింది. నదిపై బ్రిడ్జి ఒక వైపునకు వంగి పోయిందనే సమాచారం అందుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి వెళ్లారు. అందరూ చూస్తుండగానే క్షణాల్లోనే బ్రిడ్జి విరిగిపోయి నీటిలో పడింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలను స్థానికులు తమ సెల్‌ఫోన్లలో బంధించారు. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. కాగా కుర్సకాంత, సిక్తి ప్రాంతాల మధ్య ప్రయాణ సౌలభ్యం కోసం ఈ బ్రిడ్జిని నిర్మించారు. కనీసం ప్రారంభోత్సవం కూడా కాకముందే బ్రిడ్జి కూలిపోవడంపై సిక్తి ఎమ్మెల్యే విజయ్ కుమార్ విస్మయానికి గురయ్యారు. నిర్మాణ సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ బ్రిడ్జి కూలిపోయిందని, విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## 40 విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు


**టి మీడియా, జూన్ 18,డిల్లీ:**



దేశంలోని 40 విమానాశ్రయాలకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. పాట్నా, కోయంబత్తూరు, జయపుర, వడోదర సహా పలు విమానాశ్రయాలకు బెదిరింపు వచ్చింది. కోయంబత్తూరు విమానాశ్రయానికి మధ్యాహ్నం 1.30 గంటలకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో విమానాశ్రయంలో బాంబు స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. విమానాశ్రయంలో భద్రతను పెంచారు. ఇతర విమానాశ్రయాలకు కూడా ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి. అన్ని విమానాశ్రయాలలోనూ తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానిత వస్తువులు గుర్తించలేదు. బాంబు బెదిరింపు నేపథ్యంలో విమానాల రాకపోకలకు ఇబ్బందులు కలగలేదని అధికారులు తెలిపారు.


## అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

**టీ మీడియా జూన్ 18.. జిన్నారం:**



మండలం.బొల్లారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, పంపిణీ ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.బొల్లారంలోని మున్సిపల్ 62 మంది పారిశుధ్య కార్మికులకు చీరలు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి వంద సంవత్సరాలు చల్లగా ఉండాలని , మరెన్నో అత్యున్నతమైన పదవులు చేపట్టాలని మనసారా కోరుకుంటున్నానని, అలాగే ఎండనక,వాననక, అహర్నిశలు శ్రమించి కష్టపడుతున్న బొల్లారం మున్సిపల్ నా పారిశుద్ధ్య అక్క, చెల్లెమ్మ లకు, అన్న లకు అంజిరెడ్డి జన్మదిన సందర్భంగా వారికి చిరు కానుక గా చీరలు, పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వీందర్ రెడ్డి శ్రీకాంత్ చారి అఖిల్ మోహిత పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల



**టీ మీడియా జూన్ 18.న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 17వ విడత నిధులను ప్రధాని మోదీ విడుదల చేశారు. ఈ సాయంత్రం ఉత్తరప్రదేశ్ వారణాసిలోని కిసాన్ సదస్సులో రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేశారు. ప్రధానిగా మూడోసారి మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోదీ తొలి సంతకం పీఎం కిసాన్ నిధుల ఫైల్‌పై చేశారు. ఈ స్కీం ద్వారా మొత్తం 9 కోట్ల 26 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లు జమచేశారు.ఈ పథకం కింద ఏడాదికి రూ.6 వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో వేస్తారు. నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు ఇస్తారు. ఇప్పటివరకు 16 విడతలుగా అన్నదాతల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.32 వేల చొప్పున జమ చేశారు. పీఎం కిసాన్ యోజన పథకం నుంచి లబ్ధి పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలి. ఇప్పటికీ ఈ కేవైసీ చేసుకోకుంటే ఇప్పుడైనా చేసుకోవచ్చు. దాని కోసం పీఎం కిసాన్ వెబ్ వెబ్‌సైట్ https://pmkisan.gov.in/ కు వెళ్లాలి. ఆ వెబ్ సైట్‌లో లబ్ధిదారుల లిస్ట్ ఉంటుంది. అలాగే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు కూడా చేసుకోవచ్చు.లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమకానున్నాయి. అలా డబ్బులు పడిన వెంటనే మొబైల్‌కు మెసేజ్ రానుంది. ఇప్పటికీ ఈ కేవైసీ పూర్తి చేయని వారిని ఈ జాబితా నుంచి తొలగించారు. అంతే కాదు సరైన పత్రాలు లేకపోయినా, చనిపోయిన రైతులను అనర్హులుగా తేల్చారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా లక్షలాది మంది రైతులకు ఈ సాయం ఖాతాల్లో జమవుతోంది. ఈ కేవైసీ సమస్యల వల్ల ఎక్కువ మంది ఈ ప్రయోజనాన్ని మిస్ అవుతున్నారు. ఈ కేవైసీ చేసుకుంటే సమస్యలు పరిష్కారం అవుతున్నాయి.




## సగటు పట్టణ నివాసితుల కన్నా ఎంపీలు 27 రెట్లు సంపన్నవంతులు!

**టి మీడియా, జూన్ 18,డిల్లీ :**
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన ఎంపీల్లో ఎక్కువశాతం మంది కోటీశ్వరులే ఉన్నారు. ప్రస్తుత ఎంపీలు సగటు పట్టణ నివాసితుల కన్నా.. 27 రెట్లు సంపన్నవంతులని లెక్కలు చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. మొత్తం ఎంపీల ఆస్తుల విలువ 7.4 కోట్లు. దాదాపు 92 శాతం మంది ఎంపీలు కోటి రూపాయలు లేదా అంతకుమించి ఆస్తులున్నాయి. 75 శాతం మంది ఎంపీలకు మూడు కోట్ల రూపాయలు లేదా.. అంతకుమించి ఆస్తులున్నాయి. 2024లో రన్నరప్ అభ్యర్థుల మధ్యస్థ ఆస్తి విలువ 6.25 కోట్లు. 88 శాతం మంది ఎంపీలకు కోటి రూపాయలు లేదా అంతకుమించి ఆస్తులు ఉన్నాయి. 68 శాతం మందికి మూడు కోట్లు లేదా అంతకుమించి ఆస్తులున్నాయి.2019 ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో ఎక్కువ ఆస్తులు కలిగిన ఎంపీలే ఎక్కువ మంది ఉన్నారు. 2019లో గెలిచిన ఎంపీల సగటు (మీడియన్) ఆస్థి 4.8 కోట్లుగా ఉంది. ఇటీవల గెలిచిన ఎంపీల సగటు ఆస్థి 6.5 కోట్లుగా ఉంది. గత ఎన్నికల్లో కోటిరూపాయలకు మించి ఆస్తులు కలిగిన ఎంపీలు 95 శాతంగా ఉన్నారు. మూడు కోట్లకు మించిన అభ్యర్థులు 88 శాతంగా ఉన్నారు.2019లో రన్నరప్ అభ్యర్థులు ఆస్తుల విలువ 5.4 కోట్లు. దాదాపు 85 శాతం మంది కోటి రూపాయల కంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు. ఇక 63 శాతం మంది మూడు లేదా అంతకుమించి ఆస్తుల్ని కలిగి ఉన్నారు.2024లో టాప్ 27 పార్టీల అభ్యర్థుల సగటు ఆస్తులు కనీసం కోటి రూపాయలుగా ఉంది. 7.6 కోట్లు, 5.4 కోట్లు ఆస్తులు కలిగిన పార్టీలుగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నిలిచాయి.ఆల్ ఇండియా డెబిట్ అండ్ ఇన్వెస్టిమెంట్ సర్వే %-% 2019 అంచనా ప్రకారం సగటు పట్టణ కుటుంబాల్లోని ఆస్తుల సగటు విలువ 27.1 లక్షలు. గ్రామీణ కుటుంబాల ఆస్తుల విలువ 15.9 లక్షలుగా ఉంది. ఈ లెక్కలతో పోల్చితే 2024లో గెలిచిన అభ్యర్థి సగటు ఆస్తుల విలువ.. పట్టణ కుటుంబ సగటు ఆస్తి కంటే 27 రెట్లు ఎక్కువ. ఇక రన్నరప్ అభ్యర్థి ఆస్తులు 23.1 రెట్లు ఎక్కువ.అయితే మొత్తం గెలిచిన ఎంపీల్లో కొంతమంది కొన్ని లక్షల రూపాయల ఆస్తుల్ని కలిగి ఉన్నారు. వారిలో పశ్చిమబెంగాల్‌లోని పురూలియా నుంచి గెలిచిన బిజెపి నేత జ్యోతిర్మరు సింగ్ మహతో ఉన్నారు. ఈయనకి 5.95 లక్షలు ఆస్తులు ఉన్నాయి. ఆరంబాగ్ నియోజకవర్గం నుండి మిటాలి బాగ్ (టిఎంసి) 7.8 లక్షలు. ఉత్తరప్రదేశ్‌లోని మచ్చిలిషహర్ నుండి ప్రియా సరోజ్ (సమాజ్‌వాది పార్టీ) 11.25 లక్షలు. పార్టీల పరంగా చూస్తే.. బహుజన్ సమాజ్‌వాది పార్టీ (47 లక్షలు), ద పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (87), సిపిఐ(ఎం) (ఒక కోటి)లకు చెందిన అభ్యర్థులు అత్యల్ప, మీడియన్ ఆస్తులు కలిగిన అభ్యర్థులు ఉన్నారు. వారిలో సిపిఐ(ఎం) నుంచి గెలిచిన నలుగురు అభ్యర్థులు ఉన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

- డీఈవో గోవిందరాజులకు వినతి పత్రం

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డీఈవో కార్యాలయం లో మంగళవారం డిఇఓ గోవిందరాజులు కు వినతిపత్రం అందజేశారు. గతేడాది మాదిరిగా 2024 -25 విద్యాసంవత్సరానికి గాను ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా చూడాలనీ , ప్రతి పాఠశాలకు ఉచిత విద్యపై సర్కులర్ జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు . సానుకూలంగా స్పందించిన డీఈవో గోవిందరాజులు రెండు లేదా మూడు రోజుల్లో ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ నేషనల్ కౌన్సిలర్ సభ్యులు మల్యాల బాలస్వామి, వనపర్తి జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ కుమార్, సీల్ మూర్తి ఆంజనేయులు, తిరుపతయ్య ,ముంత రవి యాదవ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**టీ మీడియా జూన్ 18, హైదరాబాద్ :**



తెలంగాణలో రాగల ఐదురోజులు పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ప్రస్తుతం సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కోస్తాంధ్రను ఆనుకొని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆవర్తనం ఉందని.. అలాగే సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. గోవా నుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో తూర్పు-పడమర ద్రోణి బలహీనపడిందని పేర్కొంది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే పలుచోట్ల 40-50 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలుంటాయని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 22 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది

# కేంద్రం, ఎన్‌టిఎపై మండిపడిన సుప్రీంకోర్టు

**టీ మీడియా జూన్ 18.న్యూఢిల్లీ :**




నీట్ స్కామ్‌పై నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ), కేంద్రంపై సుప్రీంకోర్టు మండిపడింది. నీట్ పరిక్ష నిర్వహణలో ఎవరిదైనా 0.01 శాతం నిర్లక్ష్యం ఉన్నా దాన్ని వెంటనే సరిచేయాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎస్.వి. భట్టిలతో కూడిన వెకేషన్ బెంచ్ కేంద్రం, ఎన్‌టిఎలను ఆదేశించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. నీట్ యుజి -2024 పరీక్ష నిర్వహించేటప్పుడు ఏదైనా తప్పులు జరిగితే.. దృఢమైన వైఖరిని కలిగి ఉండాలని.. అవసరమైతే ఆ తప్పును అంగీకరించాలని పేర్కొంది. " మీరు ధృడమైన వైఖరిని కలిగి ఉండాలి. తప్పు జరిగితే అవును తప్పు జరిగింది. తప్పును సవరించేందుకు ఈ చర్యలు తీసుకోబోతున్నాం. అని అంగీకరించగలగాలని ఎన్‌టిఎని ఆదేశించిం ది. ఆ తప్పుని అంగీకరిస్తే .. అది మీ పనితీరుపై విశ్వాసాన్ని కలిగిస్తుంది" అని జస్టిస్ భట్టి పేర్కొన్నారు. నీట్‌పై వచ్చిన ఆరోపణలు చాలా తీవ్రమైనవి అని మౌఖికంగా వ్యాఖ్యానిస్తూ.. జస్టిస్ విక్రమ్‌నాథ్ తన సహన్యాయమూర్తితో ఏకీభవించారు. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడు అయితే సమాజానికి హానికరంగా మారుతుందని జస్టిస్ భట్టి వ్యాఖ్యానించారు. నీట్‌కు సిద్ధమయ్యేందుకు లక్షలాది మంది చిన్నారులు నిజాయితీగా ప్రయత్నిస్తారని, వారి ప్రయత్నాన్ని, ఆశయాలను మోసం అడ్డుకుందని జస్టిస్ భట్టి మండిపడ్డారు. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.



## ప్రజల నడ్డి విరుస్తున్న చెత్త పన్నును ఎత్తివేయాలి

- పాత పద్ధతిలోని చెత్త సేకరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**

ప్రజలపై అధిక భారం వేసిన మున్సిపాలిటీ, చెత్త పన్ను సేకరణ తక్షణమే ఎత్తివేయాలి, పాత పద్ధతిలోని చెత్త సేకరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్. గద్వాల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్ చెత్త పన్ను ఆపివేసి ప్రజలకు క్షమాపణ కోరారు. చెత్త పన్ను సేకరణ చేయము అని ప్రకటన చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలుపుతున్నాము. ఈ మధ్యనే గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్ చేసిన ప్రకటన చూసి ఎన్నో రోజులుగా వనపర్తి పట్టణ ప్రజలపై భారం వేస్తున్న మున్సిపాలిటీకి సూచన, డిమాండ్ చేస్తూ మాట్లాడిన నాయకులు. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరమని, ప్రజలు తమ ఇంటి టాక్స్ లో కట్టే పనుల్లోనే అన్నీ కలిపి ఉంటాయని వనపర్తి మున్సిపాలిటీలో కొత్తగా చెత్త పన్ను వేయడం దారుణమని గత సంవత్సరముగా ప్రజల మీద పెట్టిన ఈ భారాన్ని తొలగించాలని గద్వాల కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని వనపర్తి లో కూడా చేసి అవసరమైతే మున్సిపాలిటీ ద్వారానే ఈ భారాన్ని భరించాలని నాయకులు తెలిపారు. ప్రజలకు క్షమాపణలు చెప్పకున్నా సరేగాని ఈ భారాన్ని తొలగించాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలి

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట డబల్ బెడ్రూమ్ దగ్గర సమస్యలు పరిష్కరించాలని కొద్దిరోజులుగా లబ్ధిదారులు వేడుకుంటున్నారు. కనీస సౌకర్యాలు లేక బాధపడుతూ డబల్ బెడ్రూమ్స్ వాసులు వాటిని తీర్చమని కోరుతున్నారు. డబల్ బెడ్ రూమ్ వాసులకు రామన్ పాడు వచ్చే నీటి పైపులు పగిలిపోవడం వలన నీరు వృధాగా పోవడంతో ప్రజలకు నీరు సరిపోవడం లేదు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అసలే వేసవికాలం నీళ్లు లేక గుట్ట దిగి తెచ్చుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తమ నీటి సమస్యను పరిష్కరించాలని వాపోతున్నారు. కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు, రోడ్ ఇరువైపులా లైట్లు వేయాలి. మధ్యలో ఆగిపోయిన సి.సి. రోడ్, పారిశుద్ధ్యం లోపించడం. వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్రాల రమేష్ , నాగమ్మ, తిరుపతమ్మ, సుజాత, రఘు, రమేష్, గిరి, మద్దిలేటి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్లాట్లు పోయిన బాధితులకు న్యాయం చేస్తాం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**

మహబూబ్ నగర్ బస్టాండు వెనకాల ఉన్న చెరువులో ప్లాట్లు పోయిన బాధితులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి ని కలవడం జరిగింది. గత బీఅర్ఎస్ ప్రభుత్వంలో ట్యాంక్ బండ్ నిర్మాణం కొరకు 45 సంవత్సరాల క్రితం కొనుక్కున్న ప్లాట్లను తీసుకొని వేరేచోట ప్లాట్లు ఇస్తామని చెప్పారు. ఇప్పటికి ఎటువంటి న్యాయం జరగలేదు. గత మూడేళ్లుగా గత మంత్రిగారి చుట్టూ కలెక్టర్ ఆఫీస్ చుట్టూ మున్సిపాలిటీ చుట్టూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తిరిగి వినతి పత్రాలు ఎన్నో ఇవ్వడం జరిగింది. అయినా ఎటువంటి స్పందన రాలేదు. ప్లాట్లు పోయిన బాదితులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాకు న్యాయం చేస్తాం అని చెప్పి మాయ మాటలు చెప్పడం జరిగింది అని చెప్పారు. చిన్నారెడ్డి దానికి సంబంధించిన అధికారులు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడడం జరిగింది. చిన్నారెడ్డి ప్లాట్లు పోయిన బాధితులకు అందరికీ న్యాయం చేస్తాం అని భరోసా ఇవ్వడం జరిగింది. ప్లాట్లు కోల్పోయిన బాధితులు దామోదర్ రావు, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

**టీ మీడియా, జూన్ 18, ఓదెల:**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామా%శీ% లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న,దున్నపోతుల వినోద్ కుమార్ వయస్సు32 సంవత్సరాలు కొలనూర్ రైల్వే గేట్ కి దగ్గరలో రైలు కింద పడి,ఆత్మహత్య చేసుకుని చనిపోయినడు. మృతుని భార్య వసంత యొక్క అమ్మమ్మ మాడక ఎంకమ్మ నాన్నమ్మ బొంతల కనుకమ్మలు ఏదో మానసికంగా బాధలు పెట్టడం వలన అట్టి బాధల వలన మనస్తాపం చెంది రైలు కింద పడి,ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు మృతుని తల్లి స్వరూప దరఖాస్తు ఇచ్చినారు,ఇట్టి కేసు ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి రామగుండం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## జిటెడ్ హెడ్ మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఫరూఖ్ హుస్సేన్

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



ఇటీవలే రాష్ట్రంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్స్ లో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ , ఆజ్జకొల్లు హెడ్మాస్టర్ గా షేఖ్ ఫరూఖ్ హుస్సేన్ , ప్రమోషన్ మీద రావడం జరిగింది. నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుషేఖ్ ఫరూఖ్ హుస్సేన్ ని ,అజ్జకొల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల సిబ్బందివిద్యార్థులు ,గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. బి. కృష్ణ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నుండి ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఫరూఖ్ హుస్సేన్ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా, ఇన్చార్జి హెడ్ మాస్టర్ బి.కృష్ణ బాధ్యతలు అప్పగిస్తూ,పాఠశాల స్థితిగతులను గురించి, గత వైభవ ఘన కీర్తి గురించి ,సాధించిన అవార్డ్స్ గురించి, విద్యార్థుల ప్రగతి, ఉత్తమ ఫలితాల గురించిపాఠశాలలో జరిగిన అభివృద్ధి పనుల గురించి, అన్ని విషయాలను ఫరూఖ్ హుస్సేన్ కి వివరించడం జరిగింది .పాఠశాల బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫరూఖ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,పాఠశాల గత వైభవము కంటే మిన్నగా పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడానికి, పాఠశాల విద్యార్థుల సర్వతోముఖావృద్ధికి ,తన వంతు కృషి నిర్వహిస్తానని ,అందుకు అందరూ సహకరించాలని,వాక్రుచ్చారు. గతంలో 8 ఏళ్లుగా అజ్జకొల్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి, పాఠశాల కీర్తి ప్రతిష్టలను దశదిశలా వ్యాపింపజేసిన ,అతీఖ్ అహమద్ సలహాలు సూచనలతో, పాఠశాలలో మరింత అభివృద్ధి గావించడానికి, అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ,అందరము కలిసికట్టుగా, నిర్విరామంగా , త్రికరణ శుద్ధితో పనిచేయాలని స్టాఫ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బి.కృష్ణ , చంద్రశేఖర రాజు , రాజారెడ్డి, ధ్రువ కుమార్ , శ్యాం ప్రసాద్, లక్ష్మీ , ఇందుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

- వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి ఆర్టిసి డిపో మేనేజర్ వేణుగోపాల్ కి వనపర్తి ఆర్టిసి కాంప్లెక్స్ లక్షల రూపాయలు ఆదాయం ఉన్న వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న మహిళలకు సరైన వసతుల కొరకు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి మహిళా ఓట్లతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్న ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయి సరైన సమయంలో బస్సులు రాక ఆర్టీసీ బస్టాండ్ లో నిలబడి నిలబడి విసుగు చెందుతున్నారు. రోజు రోజుకు రద్దీ పెరుగుతున్న కారణంగా మహిళలకు ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చోవడానికి సరైన సదుపాయం లేవు. మరి అదే విధంగా మహిళలకు మూత్రశాలలు కూడా సరైనవి లేవు మంచినీటి వసతి కూడా లేదు ఆర్టీసీ కాంప్లెక్స్ ల నుండిలక్షల రూపాయలు ఆదాయం ఉన్న మహిళలకు కనీస వసతులు కూడా లేవు మరి భారతదేశంలో గౌరవించే మహిళలను మరి ఈ విధంగా సీఎం రేవంత్ రెడ్డి వారి యొక్క ఆవేదనకు నిన్న మొన్న జరిగిన ఎంపీ స్థానాల్లో తగిన బుద్ధి చెప్పినారు రాబోయే కాలంలో కచ్చితంగా మహిళలే గుణపాఠం చెబుతామని తెలిపినారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల్లో అని చెప్పి ఒక గ్యారెంటీ మహిళలకు ఉచిత బస్సు ఇస్తానని తెలిపి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు మహిళలను మర్చిపోయారు. రేషన్ కార్డులు ఇస్తామని నెల రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. కానీ దాదాపు 7 నెలలు అవుతున్న ప్రజలను పట్టించుకుంటలేడు ఆర్టీసీ బస్టాండ్ లో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం నుంచి ప్రజల యొక్క సమస్యలను దృష్టికి తీసుకుపోవడం వారికి త్వరగా సులబ్ కాంప్లెక్స్ నీటి వసతి కల్పించాలని ఇవ్వడం జరిగింది. లేనియెడల భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరుగుతుందని వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఉద్యమం చేస్తామని మేనేజర్ కి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కుమారస్వామి, అధికార ప్రతినిధి పెద్దిరాజు, వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు పిఎం రాము, గోవిందు, అనిల్ కుమార్ గౌడ్, జ్ఞానేశ్వర్, జంగాలగుట్ట శివ, ఓం ప్రకాష్ చారి, రాజానగరం రవి, నాగవరం తండా శంకర్ నాయక్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యుత్ కోతలను నిరసిస్తూ సబ్ స్టేషన్ ముట్టడించిన గ్రామస్తులు



**టీ మీడియా జూన్ 18.ఆదిలాబాద్ :** విద్యుత్ కోతలనునిరిస్తూ ప్రజలు ఆందోళన బాటప దుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాలు అంధకారంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగులోవిద్యుత్ కోతలు నిరసిస్తూ గ్రామస్తులు సబ్ స్టేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. కరెంటు కోతలు ఎందుకు విధిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. రాత్రి సమయంలో ఎక్కువగా కరెంటు లేకపోవడంతో తాము ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నామని, గతంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. కాగా, పైనుంచి విద్యుత్ సరఫరా జరగడం లేదని అధికారులు గ్రామస్తులకు సూచించారు.

## ఏపీ అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్




**టీ మీడియా జూన్ 18.అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ గా దమ్మాలపాటి శ్రీనివాస్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం రాత్రి నియామక ఉత్తర్వులను విడుదల చేసింది. 2014-2019 మధ్యకాలంలో కూడా దమ్మాలపాటి శ్రీనివాస్ ఏపీ అడ్వొకేట్ జనరల్‌గా పనిచేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఆయన మీద కక్షగట్టిన జగన్ ఆయన్ని అనేకరకాలుగా వేధించారు. అనేక కేసులు పెట్టారు. రాజధాని భూముల కేసులో దమ్మాలపాటిని జైలుకు పంపే ప్రయత్నం కూడా చేశారు. చంద్రబాబు నాయుడి ని స్కిల్ డెవలప్‌మెంట్కేసులో జగన్ ప్రభుత్వం అరెస్టు చేసినప్పుడు, ఆయన తరఫున దమ్మాలపాటి వాదించారు.

## జియో సేవల్లో అంతరాయం..

-స్పందించని యాజమాన్యం..!




**టీ మీడియా జూన్ 18.న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ప్రముఖ టెలికం నెట్‌వర్క్ 'జియో' టెలికం సేవలకు అంతరాయం కలిగింది. జియో మొబైల్ నెట్ వర్క్ తోపాటు జియో ఫైబర్ సేవలకూ అంతరాయం కలిగినట్లు సమాచారం. దీనివల్ల వివిధ సంస్థల్లో వర్క్ ఫ్రం హోం సేవలందిస్తున్న ఉద్యోగులు ఇబ్బందులెదుర్కొన్నట్లు తెలుస్తోన్నది. దీంతో జియో యూజర్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్ సైట్ వెల్లడించిన సమాచారం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2.11 గంటల నుంచి జియో ఫైబర్, జియో మొబైల్ ఇంటర్నెట్, జియో మొబైల్ నెట్ వర్క్ కనెక్టివిటీ విషయంలో ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. సాయంత్రం 4 గంటలకల్లా సాంకేతిక సమస్యలు పీక్ స్టేజీకి వెళ్లాయని సుమారు 2400 మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. జియో టెలికం సేవల్లో అంతరాయానికి కారణాలేమిటన్నది తెలియలేదు. దీనిపై రిలయన్స్ జియో అధికారికంగా స్పందించలేదు. జియో కస్టమర్ కేర్ సిబ్బంది కూడా తమ ఫోన్ కాల్స్‌కు యూజర్లు చెబుతున్నారు.



## సీఎంను కలిసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి సెక్రటేరియట్‌లో ఆనంద క్షణాల నడుమ ఆలింగనాలు..

**టి మీడియా, జూన్ 18,అమరావతి:**

ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిశారు. సచివాలయంలోని సీఎం చాంబర్?కు నేరుగా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సీఎం చంద్రబాబు సాదరంగా ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి సెక్రటేరియట్?లోని తన ఛాంబర్?కు వచ్చిన పవన్ కళ్యాణ్?ను ముఖ్యమంత్రి ఆలింగనం చేసుకున్నారు. అందరూ సంతోషంగా నవ్వుతూ మాట్లాడుకున్నారు. పవన్ కళ్యాణ్?తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా సీఎం చంద్రబాబును కలిశారు. పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చాంబర్లో ఉన్న ప్రభుత్వ అధికారిక చిహ్నాన్ని చూపించి.. ఈ గుర్తుకు తమరు హుందాతనాన్ని తెచ్చారన్నారు. దానికి సీఎం చంద్రబాబు పవన్ కు ధన్యవాదాలు తెలిపారు. సచివాలంలోని సీఎం చాంబర్ లో పవన్ కళ్యాణ్, చంద్రబాబును కలవడం ఇది రెండవసారి. గతంలో ఉద్దానం బాధితులకు సాయం కోరేందుకు తొలిసారి ఇదే చాంబర్ లో కలిసి సమస్యలు విన్నవించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం హెూదాలో మరోసారి కలిసి మాట్లాడారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో పిఠాపురం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయనకు ఏపీ సీఎం చంద్రబాబు ఉపముఖ్యమంత్రి హెూదాతో పాటు పలు శాఖలకు మంత్రులుగా నియమించారు. ఆ తరువాత ఏపీ సచివాలయానికి చేరుకున్నారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన సచివాలయానికి చేరుకున్న వెంటనే సెక్రటరీలు, పోలీసు ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. సచివాలయంలో అడుగు పెట్టిన వెంటనే పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఆ తరువాత సచివాలంలోని తన ఛాంబర్?ను పరిశీలించారు. ఇదిలా ఉంటే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అమరావతి మీదుగా సచివాలయానికి చేరుకునే మార్గం మొత్తం అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దారిపొడవునా పూలు వేస్తూ గజమాలలతో ఘనస్వాగతం పలికారు.

## నీట్ వివాదం.. దేశవ్యాప్తంగా రోడ్డెక్కుతున్న ప్రతిపక్షాలు, విద్యార్థులు

**టి మీడియా, జూన్ 18,హైదరాబాద్:**




నీట్‌లో అవకతవకలు జరిగాయంటూ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇండియా కూటమి పక్షాలన్నీ ఆందోళనకు దిగుతున్నాయి. ఢిల్లీ వీధుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ధర్నా చేస్తే.. హైదరాబాద్‌లోనూ విద్యార్థి సంఘాలు రోడ్డెక్కాయి. నీట్ ఎగ్జామ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. నారాయణగూడ నుంచి లిబర్టీ వరకు స్టూడెంట్ మార్చ్ నిర్వహించారు. ఈ మార్చ్‌లో వేలాది మంది విద్యార్థులు కదం తొక్కారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. విద్యార్థులకు జరిగిన అన్యాయంపై ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. అటు బి ఆర్ ఎస్వీ ఆధ్వర్యంలోనూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. రాజ్‌భవన్ ముట్టడికి యత్నించారు. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మరోవైపు.. నీట్ పరీక్షలో అవకతవకలపై కేంద్రంతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సుప్రీంకోర్ట్ నోటీసులు ఇచ్చింది. ఆరోపణలపై 2 వారాల్లో జవాబు చెప్పాలని ఆదేశించింది. పరీక్ష నిర్వహణలో తప్పులు ఒప్పుకుని, సరిదిద్దాలనీ.. 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా చర్యలు తీసుకోవాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణ జులై 8కి వాయిదా వేసింది.

## ఏసీపీ.. భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.

.-డబ్బులు ఎగ్గొట్టాడు -మందు డబ్బాతో నిరసన

**టీ మీడియా,జూన్ 18, టేకుమట్ల :**




డబ్బులు ఇవ్వకుండా తమ భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని పోలీస్ అధికారినని బెదిరిస్తూ తమకు డబ్బులు ఇవ్వడం లేదని బాధిత కుటుంబం మందు డబ్బాతో నిరసనకు దిగిన సంఘటన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా టేకుమట్ల మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన ఇటుకల రాయమల్లు కుటుంబం మాట్లాడుతూ%ౌ% తమకు చెందిన 39 గంటల వ్యవసాయ భూమిని పెద్దపల్లి ఏసీపీ గా పనిచేస్తున్న గజ్జి కృష్ణ తన భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నాడన్నారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో 7 లక్షల రూపాయలు చూపించి ఇంటి వద్ద ఇస్తానని చెప్పి ఇవ్వకుండా వెళ్లిపోయాడన్నారు. పోలీస్ అధికారినని బెదిరిస్తూ తన భూమి డబ్బులు ఇవ్వడం లేదని వాపోయారు. ఎస్ఐ, సీఐ, ఎమ్మెల్యే లను కలిసి విన్నవించినా తనకు న్యాయం జరగడం లేదని గత్యంతరం లేక ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.